www.jananinadam.com

RNI NO:TGTEL/25/A0870

Follow :

జనినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ. అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జనినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్నిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

గురువారం 06-08- 2026

సంపుటి : 2 సంచిక : 101

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాస్ Editor: JADAV ROHIDAS

పేజీలు : 04

వెల: రూ.2.00

Simultaneously published from ,Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



హర్మూజ్ తెరవకుంటే అంతే సంగతులు

మరోమారు ఇరాన్ము ట్రంప్ ఘాటు హెచ్చరిక

వాషింగ్టన్,ఆగస్ట్05: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్ కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని సాధ్య మైనంత త్వరగా తెరవాలని, లేదంటే తీవ్రమైన దాడులు ఎదుర్కోవాల్సి ఉం టుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ తమ చర్చలు సానుకూలంగా సాగు తున్నా.. వాటిని ఆ దేశం బహిరం గంగా ఖండించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈసారి చర్చల నుంచి వెనక్కి తగ్గితే పరిణామాలు అత్యంత తీవ్రంగా ఉంటాయని టెహ్రాన్ను హెచ్చరించారు.

2వపేజీలో...



తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపునకు అనుమతలు ఇవ్వించండి

ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి

- తుమ్మడిహట్టి పెంపునకు ఒత్తడి తెండి
- మహారాష్ట్రను ఒప్పించే బాధ్యత తీసుకోండి
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్కు సిఎం రేవంత్ వినతి
- అటవీ పర్యావరణ అనుమతులపై భూపేంద్ర యాదవ్తో చర్చ
- బిజెపి పాలిత రాష్టాల్లో ఎందుకు పెట్టలేదని ప్రశ్న

న్యూఢిల్లీ 05: ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం ఎత్తు పెంపునకు మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించాలని జల్శక్తి మంత్రి సీఆర్ పాటిల్ కి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ ఎత్తు పెంపుతో మహారాష్ట్రలో ముంపు ప్రభావం పెద్దగా ఉండదని వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి , రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి జల్శక్తి మంత్రిత్వ





అమిత్ షా సమాధానం చెప్పాలి

పార్లమెంట్ ప్రాంగణంలో ప్రతిపక్ష ఓఖల నిరసన ర్యాలీవిద్యార్థులపై పోలీసుల హింన, రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, జమ్మూ కాశ్మీర్కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించడం వంటి అంశాలపై హోం మంత్రి అమిత్ షా ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాహుల్, ప్రియాంకా ఆద్వర్యంలో ప్రతిపక్ష ఓఖలు పార్లమెంట్ భవనం వద్ద ఆందోళన చేపట్టారు.



2వ పేజీలో...

హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ

నో అబ్జెక్షన్ ఫైర్ సర్టిస్ పత్రాలు ఇంటర్ బోర్డుకు సమర్పణ

8 ఇంటర్ కాలేజీలపై చర్యలకు ఆదేశం

హైదరాబాద్, ఆగస్ట్05: హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. దాదాపు ఎనిమిది ప్రైవేటు



22ఏ భూముల పేరిట ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదు

హైదరాబాద్05: కొత్తగా ఒక్క సెంటు భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదుప్రభుత్వ ఆలోచనను అర్థం చేసుకొని అదే స్ఫూర్తితో పనిచేయాలిఅర్హులైన వారి హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను పరిరక్షించాలి22ఏ దరఖాస్తులు, ఫిర్యాదులను నిర్దిష్ట గడువులోనే పరిష్కరించాలి.రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టమైన ఆదేశాలురాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో ఏ పేదవాడికీ, ఏ నిజమైన భూహక్కుదారుడికీ అన్యాయం జరగకుండా చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఐ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన వారి హక్కులను కాపాడటం, అదే సమయంలో ప్రభుత్వ భూములను రక్షించడం అనే రెండు లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దేశపూర్వకంగా ఒక్క సెంటు భూమిని కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు

క్షుద్ర పూజలపై హరీష్ వివరణ ఇవ్వాలి

లీగల్ నోటీసులకు తగిన సమయంలో జవాబిస్తా

నిజామబాద్లో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మహేశ్ గౌడ్

నిజామాబాద్, ఆగస్ట్05: తమిళనాడు, కర్ణాటకల్లో చేసిన పూజలపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టత ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. పూజల వివరాలను మీడియాకు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారని ప్రశ్నించారు. తమ వద్ద హరీస్ పూజలపై ఆధారాలు ఉన్నా యని అన్నారు. నిజామా బాద్లో టీఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలో ఆయన పాల్గొన్నారు. అనం తరం మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ మాట్లా డారు. 'పక్క రాష్ట్రాల్లో చేసిన





కేంద్రమంత్రి గడ్కారీని కలిసిన బీజేపీ ఎంపీలు

ఈటల రాజేందర్,ధర్మపురి అరవింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గోడం నగేష్

న్యూ ఢిల్లీ 05: కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని తెలంగాణ బీజేపీ ఎంపీల బృందంతో ఎంపి ఈటల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కొంపల్లి ఫ్లై ఓవర్, ఉప్పల్ ఫ్లై ఓవర్ నిర్మాణం ఆలస్యం కావడంతో యాక్సిడెంట్స్ సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుంది. కాబట్టి పక్కన ఉన్న సర్వీస్ రోడ్డులు గుంతలు లేకుండా చూడాలని నితిన్ గడ్గరీ కి విజ్ఞప్తి చేశారు. పదిరోజుల్లో సర్వీసు రోడ్డు పనులు పూర్తి చేయాలని కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ గారు ఆదేశాలు జారీ చేశారపి ఈటల అన్నారు.ఈ సమావేశంలో ఎంపీలు డీకే అరుణ, మాధవనేని రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గోడం నగేష్ ఉన్నారు.



మూడేళ్లలో ఒక్క కొత్త ప్రాజెక్టుకు కూడా అనుమతి తీసుకురాలేదు

మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్05: తెలంగాణ భవన్లో మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఈనెల 18న హైదరాబాద్ వేదికగా జీఆర్ఎంబీ (ఉఖీఓఃు) సమావేశం జరగబోతోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ చెరో ఎజెండాను సిద్ధం చేసుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం మౌనం చూస్తుంటే... జీఆర్ఎంబీ సమావేశం కేవలం ఏపీ ప్రయోజనాల కోసమే జరుగుతోందా అనే అనుమానం కలుగుతోంది. ఎజెండా వచ్చి ఇన్ని రోజులు అవుతున్నా తెలంగాణ ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమని అన్నారు.ఏపీ ప్రతిపాదించిన అంశాలు చూస్తే తెలంగాణ ఆత్మగౌరవం ఉన్న ప్రతి ఒక్కరి కడుపు మండక మానదు. రక్తం మరిగిపోక తప్పదు. తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసే కుట్రలను పటాపంచలు చేయాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు. గుడ్డి గుర్రం పళ్లు తోముతున్నారా లేక తెలంగాణ నీటి ప్రయోజనాలను గంపగుత్తగా ఏపీకి తాకట్టు పెట్టాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు.చంద్రబాబు తెలంగాణకు ద్రోహం చేయాలని చూస్తుంటే... రేవంత్ రెడ్డి రక్తం ఎందుకు మరిగడం లేదు తెలంగాణ సోయి లేదా తెలంగాణ ఆత్మగౌరవం లేదా. గురుదక్షిణ కోసమేనా ఈ మౌనంప్రతిపక్షాలపై అడ్డగోలుగా మాట్లాడే రేవంత్ రెడ్డి... పక్క రాష్ట్రం తెలంగాణ నీటి



సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి, ముసారాంబాగ్ బ్రిడ్జి పనులను పరిశీలించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, అఆజారుద్దీన్

హైదరాబాద్ 05: బుధవారం నాడు మంత్రులు పొన్నం ప్రభాకర్, ఆజారుద్దీన్ సైదాబాద్ స్టీల్ బ్రిడ్జ్, ముసారాంబాగ్ బ్రిడ్జ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా,కాలేరు వెంకటేష్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్,ఇతర ముఖ్య నేతలు,అధికారులు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్ లో ఉండి 680 కోట్ల రూపాయలతో పూర్తి చేసుకున్న సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి పనులు చంచల్ గూడా జైలు నుండి ఒవైసీ హాస్పిటల్ వరకు, చంపాపేట కి మరో లైన్ తో



తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నెక్ట్జనరేషన్ ఆధారిత 'డయల్ 112' అత్యవసర సేవల వ్యవస్థ ప్రారంభం

2

ఒకే జాతీయ అత్యవసర నంబర్ '112'తో పోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్, మహిళా రక్షణ మరియు విపత్తు నిర్వహణ సేవల అనుసంధానం.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ంఎ) సాంకేతికతతో వేగవంతమైన స్పందన; కాల్ ప్రాసెసింగ్ సమయం 30 శాతం తగ్గుదల.

రాష్ట్ర సగటు రెస్పాన్స్ సమయం 10 నిమిషాల 30 సెకన్లు జాతీయ సగటు కంటే మెరుగైన ప్రతిభ.

హైదరాబాద్, ఆగస్టు 5:రాష్ట్రంలోని పౌరులకు అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన, స్మార్ట్ మరియు సమన్వయంతో కూడిన సహాయాన్ని అందించడానికి తెలంగాణ పోలీసు శాఖ 'నెక్ట్-జనరేషన్ ఎఉ-ఇఖీూా డయల్ 112' వేదికను అందుబాటులోకి తెచ్చింది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (ఉఆఅఅ)లో జరిగిన ఈ కార్యక్రమంలో డిజిపి సి.వి. ఆనంద్, రు ఈ ఆధునిక వ్యవస్థను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హోం శాఖ ముఖ్య కార్యదర్శి, ఎఉఅూ ఉ ఈూఒ డైరెక్టర్ శిఖా

తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపునకు అనుమతులు ఇప్పించండి

మొదటిపేజీ తరువాయి...

శాఖ కార్యాలయంలో కేంద్ర మంత్రి తో సమావేశమయ్యారు.

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యత, ప్రాజెక్టుకు అనుమతులు మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి తాను రాసిన లేఖ, దానికి ప్రధానమంత్రి కార్యాలయం స్పందించి జల్శక్తి శాఖకు పంపిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి గతంలోనే రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరిన విషయాన్ని గుర్తు చేశారు. 148 మీటర్ల నుంచి 152 మీటర్ల వరకు ఎత్తుతో బ్యారేజీ నిర్మాణంపై పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ సెంటర్ (అచిఖీూ) అధ్యయనం నిర్వహించిందని కేంద్ర మంత్రి కి వివరించారు.

అచిఖీూ అధ్యయనం ప్రకారం 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించినా, 152 మీటర్ల ఎత్తులో నిర్మించినా ముంపులో పెద్దగా తేడా లేదని స్పష్టమైందని తెలిపారు. ముంపులో 50 శాతం నదీ గర్భం (రివర్ బెడ్)లోనే ఉంటుందని చెప్పారు. 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ద్వారా అవసరమైన నీటి సరఫరా సాధ్యం కాదని, అందువల్ల 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ని ముఖ్యమంత్రి కోరారు.తుమ్మిడిహెట్టి వద్ద 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం చేపడితే గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రావిటీ ద్వారా నీటి సరఫరా వల్ల విద్యుత్ వినియోగ భారం తగ్గుతుందని వివరిస్తూ, ఈ అంశంపై సాధ్యమైనంత త్వరగా తెలంగాణ,



మహారాష్ట్రల మధ్య సమావేశం ఏర్పాటు చేయాలని జల్శక్తి మంత్రి సీఆర్ పాటిల్ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీటి వసతి ఏర్పడుతుందని వివరించారు. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి లేఖ అందిందని జల్శక్తి మంత్రి ముఖ్యమంత్రి కి తెలిపారు. ఈ అంశంపై మొదట కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చల ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం తెలంగాణ, మహారాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తానని చెప్పారు.ఈ సమావేశంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , వేం నరేందర్ రెడ్డి , డాక్టర్ మల్లు రవి , రామసహాయం రఘురాంరెడ్డి , పోరిక బలరాం నాయక్ , గడ్డం వంశీకృష్ణ , డాక్టర్ కడియం కావ్య , ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి , నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ , నీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ. శ్రీధర్ , ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మూడేళ్లలో ఒక్క కొత్త ప్రాజెక్టుకు కూడా అనుమతి తీసుకురాలేదు

మొదటిపేజీ తరువాయి...

హక్కులను కాలరాస్తుంటే ఎందుకు మాట్లాడటం లేదు. “గుడ్లు పీకుతా... పేగులు మెడలో వేసుకుంటా” అంటూ రాక్షస భాష మాట్లాడే రేవంత్ రెడ్డి... చంద్రబాబు విషయంలో ఎందుకు నోరు మెదపడం లేదు. చంద్రబాబు అంటే అంత భయమా అని నిలదీసారు.తెలంగాణ జల ప్రయోజనాలను శాశ్వతంగా సమాధి చేసే విధంగా పక్క రాష్ట్రం కుట్రలు చేస్తోంది. ఈనెల 18న జరిగే జీఆర్ఎంబీ సమావేశం ఎజెండా చూస్తే ఏపీ ఎంత వితండవాదం చేస్తుందో స్పష్టంగా అర్థమవుతుంది. తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ మొత్తం విషం చిమ్మింది. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను తాను ఎప్పుడూ వ్యతిరేకించలేదని పదేపదే చెబుతారు. కానీ జీఆర్ఎంబీ ముందు పెట్టిన ఎజెండా చూస్తే అసలు నిజం ఏంటో అర్థమవుతుంది. కాళేశ్వరం, చౌటుపల్లి హన్మంతరావు, చిన్న కాళేశ్వరం, చనాకా-కొరటా, మోదికుంట వాగు, కడెం గూడెం లిఫ్ట్, సీతారామ లిఫ్ట్ వంటి ప్రాజెక్టులకు ఇచ్చిన అనుమతులను నిలిపివేయాలని, వాటిని పునఃసమీక్షించాలని ఏపీ కోరుతోంది. సమ్మక్క బ్యారేజీకి సంబంధించిన క్లియరెన్సులను కూడా నిలిపివేయాలని ఏపీ ప్రతిపాదిస్తోంది.కొత్తగా అనుమతులు ఇవ్వాలని కాదు... కేసీఆర్ ప్రభుత్వం సాధించిన ఈ ఏడు ప్రాజెక్టుల అనుమతులను రివ్యూ చేయాలని ఏపీ కోరుతోంది. ప్రతిపాదనను జీఆర్ఎంబీ ఎజెండాలో చేర్చడం అత్యంత దుర్మార్గమైన విషయం. ఖమ్మం జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు వస్తున్నాయంటే... కేసీఆర్ ప్రభుత్వం సాధించిన అనుమతుల వల్లే. ఇప్పుడు అదే సీతారామ ప్రాజెక్టు అనుమతులను రద్దు చేయాలని ఏపీ కోరుతోంది. తెలంగాణకు చెందిన ఏడు కీలక ప్రాజెక్టుల అనుమతులను నిలిపివేయాలని ఏపీ ప్రతిపాదిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ఏం చేస్తోంది? తెలంగాణ ఇంజినీర్లు ఏం చేస్తున్నారు? ఇప్పటికే అనుమతులు సాధించిన ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేసే అధికారం ఎవరు ఇచ్చారు? తెలంగాణ కోసం ఉద్యమం చేసి, పోరాడి కేసీఆర్ ప్రభుత్వం 383 టీఎంసీల గోదావరి జలాలకు అనుమతులు సాధించింది. ఇప్పుడు ఆ అనుమతులను రద్దు చేసే పరిస్థితి ఎందుకు వచ్చింది? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దాదాపు మూడేళ్లలో ఒక్క కొత్త ప్రాజెక్టుకు కూడా అనుమతి తీసుకురాలేదని మండిపడ్డారు.

22ఏ భూముల పేరిట ఒక్క అర్హుడికీ అన్యాయం జరగదు

మొదటిపేజీ తరువాయి...

గురిచేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఎన్నడూ లేదని, వివాదాలు లేని ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు.బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో క్యూర్ పరిధిలోని 22ఏ నిషేధిత భూములకు సంబంధించి వివిధ మాధ్యమాల్లో వచ్చిన కథనాలు, ప్రజల ఫిర్యాదులు, హైకోర్టు ఆదేశాలు, ప్రభుత్వ విధానాలపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ ఉ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మేడ్చల్?మల్కాజిగిరి అదనపు కలెక్టర్తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, ఈ సమావేశం క్యూర్ పరిధి జిల్లాలకు సంబంధించినదైనా, ఇందులో ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, స్టాంప్స్ ఉ రిజిస్ట్రేషన్ అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలి.22ఏ అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు, సూచనలు అనుగుణంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని అధికారులు పూర్తిగా అర్థం చేసుకుని అదే స్ఫూర్తితో పనిచేయాలని ఆదేశించారు. అర్హులైన వ్యక్తికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. అదే సమయంలో ప్రభుత్వ భూములు కాపాడటం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత అని అన్నారు.నిషేధిత జాబితాలో ఉన్న భూములను సమగ్రంగా పరిశీలించి, చట్టబద్ధంగా, నిబంధనల మేరకు అర్హత ఉన్న భూములను గుర్తిస్తూ, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసును వాస్తవాలు, రికార్డులు, చట్టపరమైన అంశాల ఆధారంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. 22ఏకు సంబంధించిన దరఖాస్తులు, ఫిర్యాదులు ఏ స్థాయిలో వచ్చినా పెండింగ్లో ఉంచకుండా నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. తహసీల్దార్, ఆర్డీవో, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ స్థాయిలో వచ్చే ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలని సూచించారు.ప్రజావాణిలో ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను కూడా ప్రత్యేక దృష్టి సారించి, వెంటనే విచారణ పూర్తి చేసి విధిగా పరిష్కరించాలని ఆదేశించారు. 22ఏ భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి హైకోర్టు నిర్దేశించిన 45 రోజుల గడువులోనే అన్ని ప్రక్రియలు పూర్తి చేసి తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 22ఎ కు సంబంధించిన కేసులలో కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని పరిష్కరించాలని ప్రజలకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై అక్రమ లావాదేవీలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, ఆక్రమణలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. 22ఏ జాబితాలో ఉన్న భూములపై సమగ్ర పరిశీలన చేసి తుది నిర్ణయం తీసుకునే అధికారం జిల్లా కలెక్టర్లకు ఉందని గుర్తుచేస్తూ, ప్రజల హక్కులు ? ప్రభుత్వ ప్రయోజనాలు రెండింటినీ సమతుల్యం చేస్తూ పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు

సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి, ముసారాంబాగ్ బ్రిడ్జి పనులను పరిశీలించిన మంత్రులు పొన్నంప్రభాకర్, అజారుద్దీన్

మొదటిపేజీ తరువాయి...

పూర్తి చేసుకుంది. త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం జరుగుతుంది. సంతోష్ నగర్, చంచల్ గూడ జైలు, సైదాబాద్ ప్రజలకు ఇబ్బందులు లేకుండా తక్కువ సమయంలో ఇతర ప్రాంతాలకు వెళ్లేలా ఈ బ్రిడ్జి ఉపయోగపడుతుందని అన్నారు. సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి తో పాటు మూసారాంబాగ్ బ్రిడ్జి తర్వాలోనే ప్రారంభం చేసుకొని ప్రజలకు ఉపయోగంలోకి వస్తుంది. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ బ్రిడ్జి సౌకర్యం ఉంటుంది. దీనికి అప్రోచ్ రోడ్డు విస్తరణ చేయాలి పెండింగ్ లో ఉన్న ఈ బ్రిడ్జి లను ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నగరంలో పెరుగుతున్న జనాభా కి అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంది. కేబీఆర్ పార్క్ వద్ద బ్రిడ్జి పనులు వేగంగా కొనసాగిస్తున్నాం. ట్రాఫిక్ ప్రజా సేవల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నెక్ట్జనరేషన్ ఆధారిత ‘డయల్112’ అత్యవసర సేవల వ్యవస్థ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి...




గోయల్, ; డిజిపి (సాంకేతిక సేవలు) వి.వి. శ్రీనివాసరావు, ; హైదరాబాద్ సీపీ వి.సి. సజ్జనార్, ; ఱతిఅఅ డైరెక్టర్ వి.బి. కమలాసన్ రెడ్డి, సైబరాబాద్ సీపీ డా. ఎమ్. రమేష్, మల్కాజిగిరి సీపీ బి. సుమతి, తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డిజి విక్రమ్ సింగ్ మాన్, ; సిఐడి డిజి చారూ సిన్హా ; ఖడఒ ఐజిపి గజరావ్ భూపాల్,; ఱఊూ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి; మల్టీ జోన్-ఎ ఐజిపి ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, లతో పాటు ఇతర సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిజిపిసి.వి. ఆనంద్ మాట్లాడుతూ “సాంకేతిక ఆధారిత పోలీసింగ్ మరియు పౌర కేంద్రిక అత్యవసర సేవల దిశగా తెలంగాణ వేస్తున్న అడుగుల్లో ఈ నెక్ట్-జనరేషన్ డయల్ 112 ప్లాట్ఫామ్ ఒక ప్రధాన మైలురాయి. అత్యవసర సమయాల్లో బాధితులకు డయల్ 112 మొదటి రక్షణ కవచంగా పనిచేస్తుంది. అందువల్ల ప్రతి కాల్ను ఎంత వేగంగా, వృత్తిపరంగా నిర్వహిస్తామనే దానిపైనే పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుంది” అని పేర్కొన్నారు.ఆధునిక వ్యవస్థ ప్రత్యేకతలు ఉ ంఎ సాంకేతికత ఏకీకృత సేవలు: పోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్, మహిళా భద్రత, శిశు సంక్షేమం, విపత్తు నిర్వహణ సేవలను 112 అనే ఒకే జాతీయ నంబర్కు అనుసంధానించారు. ంఎ ఆధారిత కాల్ ఫిల్టరింగ్: అనవసరమైన, స్ప్యామ్, సైలెంట్ మరియు చైల్డ్ కాల్స్ను ప్రాథమిక స్థాయిలోనే ఫిల్టర్ చేసి, అసలైన అత్యవసర కాల్స్కు ప్రాధాన్యత ఇస్తుంది. కాల్ రౌటింగ్ ఉ డిస్పాచ్: కాల్ స్వభావాన్ని బట్టి సంబంధిత రెస్పాన్స్ టీమ్కు ంఎ సాంకేతికత ద్వారా దారి మళ్ళిస్తుంది. వాయిస్-టు-టెక్ట్: మాట్లాడే సంభాషణను ఆటోమేటిక్గా పాఠ్య రూపంలోకి (ఏవలీబి) మారుస్తుంది.? ఖచ్చితమైన లొకేషన్ గుర్తింపు: ఒనీఞజీబితినీని-ఞజీబవట ఞవతీలతిఞవబ (ఒఞా), ంటలజినిఞవట ఒనీఞజీబితినీని ఞవతీలతిఞవబ (ంఞా) మరియు గూగుల్ మ్యాప్స్ ద్వారా ప్రస్తుతం 94% కాలర్ల లొకేషన్ను ఖచ్చితంగా గుర్తిస్తున్నారు.? డ్రోన్ సాంకేతికత: రాబోయే రోజుల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మరియు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లలో డ్రోన్లను “ఏరియల్ ఫస్ట్ రెస్పాండర్లుగా” ఉపయోగించనున్నారు.

క్షుద్ర పూజలపై హరీష్ వివరణ ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి

పూజలపై హరీశ్ రావు స్పష్టత ఇవ్వాలన్నారు. రాష్ట్రానికి మంచి జరగాలని కోరుకోకుండా క్షుద్ర పూజలు చేయడం శ్రేయస్కరం కాదు. నాకు ఇచ్చిన లీగల్ నోటీసులపై సరైన సమయంలో సమాధానం చెబుతా నని, దీనికి భయపడే ప్రసక్తి లేదన్నారు. రాష్ట్రాభివృద్ధి దృష్ట్యానే దీనిపై మాట్లాడుతున్నాం. నాకు ఎవరిపైనా వ్యక్తిగత కక్ష లేదని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ నగరంలో మంగళవారం సాయంత్రం ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలోని బోనాలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కుకున్నారు. తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు బోనాల పండగ ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యానారాయణ,



మేయర్ ఉమారాణి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, డీసీసీ ప్రెసిడెంట్నగేశ్ రెడ్డి, నుడా చైర్మన్ కేశవేణు, శేఖర్ గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా కమిషనర్ రంగనాథ్సంతకం ఫోర్జరీ

మొదటిపేజీ తరువాయి

కాలేజీలు.. రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేశాయి. హైడ్రా పేరును దుర్వినియోగం చేస్తూ నకిలీ ఫైర్ ఎన్వోసీలను సృష్టించిన కళాశాల.. వాటిని ఇంటర్మీడియట్ బోర్డుకు సమర్పిం చాయి. ఈ విషయం గుర్తించిన అధికా రులు దీనిపై విచారణ చేపట్టగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ చేసినట్లు నిర్ధారించారు. ...మిగతా 2 లో...దీంతో నకిలీ పత్రాలు సమర్పించిన ఎనిమిది ప్రైవేట్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే ఈ ఘటనపై లేక్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. ఫోర్జరీ, నకిలీ పత్రాల సృష్టి తదితర కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హైడ్రా పేరుతో నకిలీ ఫైర్ నో అం-జబెక్షన్ సర్టిఫికెట్లు సృష్టించి ఇంటర్మీడియట్ బోర్డుకు సమర్పించిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు గుర్తించిన అధికారులు 8 ప్రైవేటు జూనియర్ కాలేజీలపై కేసు నమోదు చేశారు. ఈ పత్రాల ఆధారంగా గుర్తింపు పొందేందుకు ప్రయత్నించినట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు ఫిర్యాదు చేయడంతో లేక్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. దర్యాప్తులో తెల్లాపూర్, చిక్కడపల్లి, ఎస్ఆర్ నగర్, మెహిదీపట్నం, బర్కత్పురా ప్రాంతంలోని 8 ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలు ఈ ఫోర్జరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఆయా కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డుకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. ఇదే తరహాలో సమర్పించిన మరో 60 ప్రైవేటు కాలేజీ ఫైర్ ఎనీసీలను కూడా అధికారులు స్కూటినీ చేస్తున్నారు. వాటి ప్రామాణికతపై విచారణ కొనసాగుతోందని, దర్యాప్తులో మరిన్ని అక్రమాలకు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

విద్యార్థులు వృద్ధిలోకి వచ్చేలా విధులు నిర్వహించాలి

సిద్దిపేట 05: విద్యార్థులు వృద్ధిలోకి వచ్చేలా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఉపాధ్యాయులను ఆదేశించారు. సిద్దిపేట పట్టణంలో టిటిసి భవనంలోని సమావేశ మందిరంలో ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, హై స్కూల్ హెడ్మాస్టర్లు, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్ళు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి విద్యాశాఖ పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. విద్యాశాఖ అత్యంత ముఖ్యమైనదని రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే ఉంచుకొని పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరిగి మంచి ఫలితాలను తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ లక్ష్యానికి అనుగుణంగా జరగలేదని ఆగ్రహం వ్యక్తం చేసి నిర్లక్ష్యం వీడి ఎన్రోల్మెంట్ పెంచాలని అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ జెడ్పీ హైస్కూల్లో ప్రవేశానికి పోటీ ఎందుకు ఉందని ?, ఇదే సిద్దిపేటలోని ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హై స్కూల్లో ఎన్రోల్మెంట్ ఎందుకు సరిగా లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు అన్ని సక్రమంగా ఉన్నా కూడా ఉపాధ్యాయుల పనితీరు సరిగా లేకపోవడం, నమ్మకం లేకపోవడంతో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూనే ప్రైవేట్ స్కూళ్లలో కూడా పనిచేస్తున్నారని అటువంటి వారిని గుర్తించి విధుల్లో నుంచి తొలగించాలని డిఈఓ కు సూచించారు. టీచర్లు ఎంతమంది రోజు విధులకు



హాజరవుతున్నారో ముఖ గుర్తింపు హాజరు ఎఫ్ ఆర్ ఎస్ వివరాలను సాయంత్రంలోగా అందించాలని అన్నారు. వారితోపాటు నిఆర్పి ల వివరాలను కూడా అందించాలని అన్నారు. ఇప్పటికే పాఠశాలలు పునఃప్రారంభమై ఒకటిన్నర నెలలు కలుస్తున్న రెండు, మూడు లెసన్స్ కూడా పూర్తి కాలేదని అన్నారు. ఒకటి, రెండు, మూడో తరగతి విద్యార్థులకు కచ్చితంగా చదవడం, రావడం రావాలని అన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి స్కూల్ వారీగా పూర్తి సమాచారం తన వద్ద ఉందని ఇప్పటికైనా ప్రవర్తన మార్చుకొని విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.విద్యార్థుల ఆధార్ అప్డేట్ గురువారం లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, ఏఎంఓ రామస్వామి, మండల విద్యాశాఖ అధికారులు, గెజిటెడ్ హెచ్ఎంలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్ళు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు

మిషన్ హరితాంధ్రకు శ్రీకారం

ప్రకాశం జిల్లా పోలీసులు మొక్కల నాటకం ప్రారంభం

ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు “మిషన్ హరితాంధ్ర” కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మొక్కల నాటకం కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లాలోని పోలీసు కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు మరియు ఇతర పోలీసు శాఖ ప్రాంగణాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు.పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించి, భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత





జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగస్టు05: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. ఆసిఫాబాద్ మండలం అంకుశపూర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో నషా ముక్త్ భారత్ అభియాన్‌ను విస్తృతంగా అమలు చేసేందుకు రాష్ట్ర గవర్నర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. అనంతరం వైద్య విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ వైద్య కళాశాల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యం

కలెక్టర్ హరిత

జనకాపూర్‌లో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగస్టు05: మహిళలు ఆర్థికంగా ఎదిగి సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల బలోపేతానికి చర్యలు చేపడుతోందని కలెక్టర్ కె. హరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్డే అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగలతో కలిసి ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లాలో సుమారు 80 వేల మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫాంల కుట్టు పనులను మహిళా సంఘాలకు అప్పగించినట్లు చెప్పారు. కుట్టు, ఎంబ్రాయిడరీ మిషన్ల వినియోగంతో మహిళలు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాల ద్వారా క్యాంటీన్ల నిర్వహణ, రెబ్బెన మండలం నంబాల గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు, బస్సుల కొనుగోలు, పెట్రోల్ బంకుల నిర్వహణ వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం సమకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రతి బస్సు ద్వారా నెలకు సుమారు రూ.70 వేల ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇంకా సంఘాల్లో చేరని మహిళలను గుర్తించి కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా మహిళా సంఘాల ఉత్పత్తులు, వారి విజయాలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.

ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ మహిళా సంఘాలు వ్యాపార రంగంలో మరింత ముందుకు వెళ్లి అదనపు ఆదాయం పొందేలా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, ఎంపీడీవో శ్రీనివాస్, జిల్లా, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.


ఓపెన్ స్కూల్ ప్రవేశాలు వినియోగించుకోవాలి: కలెక్టర్ హరిత



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగస్టు05: చదువును మధ్యలోనే నిలిపివేసిన వారు, ఉద్యోగులు, గృహిణులు, ఇతర కారణాలతో విద్యకు దూరమైన వారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ విద్యను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాల ప్రచార పోస్టర్‌ను బుధవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "రీచ్ అవుట్ అండ్ రీచ్ ఆల్" నినాదంతో విద్యకు దూరమైన ప్రతి ఒక్కరినీ తిరిగి విద్యాబాట పట్టించడమే టాస్ లక్ష్యమని తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేయాలనుకునే అర్హులు సమీపంలోని టాస్ అధ్యయన కేంద్రాలను సంప్రదించి గడువులోగా ప్రవేశాలు పొందాలని సూచించారు. విద్య వ్యక్తిగత అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు, సమాజ పురోగతికి బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని మండలాల అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రవేశాలపై విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన వారందరికీ ఈ అవకాశాన్ని చేరవేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, పరీక్షల సహాయ కమిషనర్ జనార్దన్, ప్లానింగ్ కోఆర్డినేటర్ అబ్దుల్ లతీఫ్, జిల్లా సైన్స్ అధికారి కటకము మధూకర్, తెలంగాణ ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగస్టు05: జిల్లాలో రెవెన్యూ, పౌర సరఫరాలకు సంబంధించిన పెండింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో డిప్యూటీ తహసిల్దార్‌తో కలిసి తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కోటపల్లి శివారులోని సర్వే నంబర్ 389 లో 1.12 ఎకరాల విస్తీర్ణం గల భూమిని గుర్తించడం జరిగిందని, కార్యాలయ నిర్మాణానికి అవసరమైన తదుపరి చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చెన్నూర్ మండల డిప్యూటీ తహసీల్దార్ తో కలిసి చెన్నూర్ లోని ఎంఎల్ఎస్ పాయింట్ గోదాంను సందర్శించి ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన బియ్యం తరలింపును ఈ నెల 15వ తేదీ లోపు పూర్తి చేయాలని గోదాం నిర్వాహకులకు సూచించారు. వనతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం కోసం సరఫరా చేసే బియ్యాన్ని నాణ్యతతో సమయానికి పంపిణీ చేయాలని, రేషన్ కార్డుదారుల ఈ-కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. స్టేజ్-2 కాంట్రాక్టర్ తగిన సంఖ్యలో వాహనాలను ఏర్పాటు చేసి బియ్యం రవాణా, సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని సూచించారు.అనంతరం హాజీపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సాదాబైనామా, భూ భారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ధ్రువపత్రాల జారీని నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని పెండింగ్ పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ సమస్యలతో ఆగిన ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభించాలి



జననినాదం,సిర్పూర్(యు),లింగాపూర్ఆగస్టు05: లింగాపూర్ మండల కేంద్రంలో అటవీ సమస్యల కారణంగా నిలిచిపోయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వెంటనే పునరుద్ధరించాలని లింగాపూర్ గ్రామ సర్పంచ్ జాదవ్ రాజశేఖర్, మాజీ జెడ్పీటీసీ లక్ష్యా నాయక్ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని హౌసింగ్ డీఈ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అటవీ శాఖ సంబంధిత సమస్యలతో అనేక మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు మరింత ఆలస్యం కాకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసి అటవీ సమస్యలను పరిష్కరించి వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సానుకూలంగా స్పందించిన హౌసింగ్ అధికారులు సమస్యను పరిశీలించి, నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సమర్థవంతమైన ప్రజా పాలన దిశగా ప్రభుత్వం చర్యలు

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి ఆగస్టు05: రాష్ట్రంలో సమర్థవంతమైన ప్రజా పాలన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమురం భీం విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, మండల తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజల కోసం, ఆదివాసీల హక్కుల కోసం కొమురం భీం చేసిన వీరోచిత పోరాటం చిరస్మరణీయమని, భావితరాలకు చరిత్ర అందించేలా కొమురం భీం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు కొరకు 20 లక్షల రూపాయల చొప్పున మంజూరు చేయడం జరుగుతుందని, జైపూర్ మండలంలో కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు కొరకు స్థల కేటాయింపుపై పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు వైద్య సేవలు, అర్హులకు రేషన్ కార్డులు అందించే చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్హులైన లబ్ధిదారులకు నూతన పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు పథకం వర్తింప చేయడం జరుగుతుందని, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తమ పరిధిలో గల పెంకుటిళ్లను పరిశీలించి పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు. చెన్నూర్ మండలంలో దాదాపు 1 వేయి ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యాయని, మిగతావి పురోగతిలో ఉన్నాయని, నిబంధనల ప్రకారం నిర్మించిన ఇండ్లకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సి.సి. రోడ్లు, మురుగు కాలువ వ్యవస్థ, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీ పిల్లలు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని, విద్యకు ఉన్న శక్తి అనిర్వచనీయమైనదని తెలిపారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి విద్య కోర్సులను అందించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని, జర్మన్ భాష నేర్పించి విదేశాలలో గల ఉద్యోగ అవకాశాలను కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జైపూర్ మండల కేంద్రంలో కొమురం భీం విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఆదివాసీ గిరిజనులు అడవి పై ఆధారపడి జీవిస్తున్నారని, ఈ క్రమంలో వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం ప్రకారం అర్హులైన గిరిజనులు పోడు వ్యవసాయం చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో అటవీ శాఖాన్ని పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

జననినాదం,మంచిర్యాల ప్రతినిది ఆగస్టు 05: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి కోటపల్లి, చెన్నూర్, భీమారం, జైపూర్ మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో వివిధ రకాల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో నీటి ట్యాంకులు, పైప్‌లైన్‌ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీటిని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా సోలార్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను కేటాయించడం జరుగుతుందని, ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగర అభివృద్ధి నిధులతో మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులతో పాటు ప్రజా సంక్షేమ



కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సి.సి. రోడ్లు, మురుగు కాలువల వ్యవస్థ, నీటి ట్యాంకులు, విద్యుత్ స్తంభాలు తదితర మౌలిక వసతుల పనులను చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మున్సిపల్, రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణ శాఖల అధికారులతో ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుత్తేదారులకు కేటాయించిన పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పనుల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే సంవత్సరం జరగనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి పుష్కర ఘాట్ల ఏర్పాటు, అంతర్గత రహదారుల నిర్మాణం, ప్రజా సౌకర్యాల కల్పన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ అవయవ దాన దినోత్సవం

అవయవ దానంపై అవగాహన, ప్రతిజ్ఞ

జయశంకర్ భూపాలపల్లి.05: జాతీయ అవయవ దాన దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు మూడో తారీఖున ప్రభుత్వ వైద్య కళాశాల జయశంకర్ భూపాల్ పల్లిలో అనేక పోటీలు నిర్వహించారు. ఆగస్టు 5 తారీఖున అవయవ , శరీర మరియు నేత్రదాన అవగాహన కార్యక్రమం జరిగింది. అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అవయవ దానం చేసే పరిస్థితిలో ఉండాలి కానీ అవయవ దానం అందుకునే లిస్టులో మన పేరు ఉండేలా చేసుకోవద్దని , మన దేహాన్ని అందులో అవయవాల్ని సరైన నడవడికతో,సరైన ఆహారంతో మనమే కాపాడుకోవాలని అంతేకాకుండా సమయం దొరికినప్పుడు వైద్య విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొంటూ సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. నేత్ర వైద్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రాజా భరత్ కుమార్ నేత్రదానం విశేషతను అందులో ఉన్న అపోహలను దూరం చేసేలా సందేశం ఇచ్చారు. తెలంగాణ కంటి చర్మ నేత్ర దేహ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ లింగం మాట్లాడుతూ అవయవ దానం



మరియు దేహదానం గురించి అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో చైతన్యం తెప్పించారు. చివరగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేష్ కార్యక్రమాన్ని అధ్యక్షత వహించి అవయవ దాన ప్రతిజ్ఞను అందరితో చేయించారు. అందరిని అవయవదానం ఉద్యమంలో పాల్గొనాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆనాటమీ విభాగం నుండి డాక్టర్ అజయ్ ప్రకాష్, తెలంగాణ కంటి చర్మ నేత్ర దేహ దాతల సంఘం నుండి మల్లారెడ్డి గారు, భూపాలపల్లి జిల్లా సభ్యులు చంద్రమౌళి, రాజు మరియు ప్రెసిడెంట్ భూమయ్య పాల్గొన్నారు.

ఘనంగా బోనాల వేడుకలు

కళాకారులతో కలిసి పాల్గొన్న మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ ఆగస్టు 5: కరీంనగర్ నగరంలోని కళాకారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా బోనం ఎత్తుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మేయర్, నగర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని పేర్కొంటూ, కళాకారులు ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాల విజయవంతానికి కృషి చేసిన నిర్వాహకులు, కళాకారులు, పోలీసులు, మున్సిపల్ సిబ్బందిని అభినందించిన మేయర్,



కార్యక్రమంలో మహిళలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జీవో 317 బాధితులకు న్యాయం చేయాలి

పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏటూరి శ్రీనివాసరావు

జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి ఆగస్టు 05: జీవో ఎంఎస్ నెం.317తో నష్టపోయిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం న్యాయం చేయాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏటూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పీఆర్టీయూ టీఎస్ మండల శాఖ ఎన్నికల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, కొత్త పీఆర్సీని తక్షణమే అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతనాలను అమలు చేయాలని, ఎస్ఎస్ఏలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని అన్నారు.
ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న సీఆర్‌టీలకు ప్రతి నెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలని, వారికి కూడా సమయానికి జీతభత్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల



హక్కుల పరిరక్షణ కోసం పీఆర్టీయూ టీఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.అనంతరం మండల పీఆర్టీయూ టీఎస్ నూతన మండల శాఖ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికైన ప్రతినిధులకు జిల్లా అధ్యక్షులు అభినందించారు

ఏడుగురికి కారుణ్య నియామక పత్రాలు అందించిన కలెక్టర్

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ 05: జిల్లాలో వివిధ శాఖల్లో కారుణ్య నియామకం కింద ఏడుగురికి ఉద్యోగాలు కల్పించినట్లు బుధవారం కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. వివిధ శాఖల్లో ఐదుగురు జూనియర్ అసిస్టెంట్లుగా, ఇద్దరినీ ఆఫీస్ సబార్డినేట్లుగా నియమించినట్లు పేర్కొన్నారు. వారికి కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలెక్టర్ నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఉద్యోగం పొందిన వారు బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ..తమ కుటుంబాలకు ఆసరాగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ స్వామి తదితరులు పాల్గొన్నారు.కారుణ్య నియామకాలు పొందిన వారి వివరాలు: వినేష్ -ఆఫీస్ సబార్డినేట్ పశుసంవర్ధక శాఖ, అభిలాష్-ఆఫీస్ సబార్డినేట్ ట్రెజరీ, వేల్పుల సుమలత-జూనియర్ అసిస్టెంట్ సీపీఓ ఆఫీస్, వకులాభరణం విష్ణంత-జూనియర్ అసిస్టెంట్



పర్ణ్ణ మరియు అకౌంట్స్, రేహా ఫాతిమా-జూనియర్ అసిస్టెంట్ కరీంనగర్ జీజీహెచ్, కొల్ల రాజు- జూనియర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంశ్రీలక్ష్మి-జూనియర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం.

సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ

వాంకిడి సీఐ వేణుగోపాల్

జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగస్టు05: సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వాంకిడి సీఐ వేణుగోపాల్ సూచించారు. ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "సైబర్ జాగృత్ దివాస్ – సురక్షా తిరంగా" కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ వేణుగోపాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. పెట్టుబడి పేరుతో మోసాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా నేరాలు, సైబర్ బులీయింగ్, ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ స్టాకింగ్ వంటి నేరాలపై విస్తృత అవగాహన కల్పించారు.తెలంగాణలో రోజుకు సుమారు రూ.5 కోట్ల మేర, దేశవ్యాప్తంగా రూ.70 కోట్ల వరకు సైబర్ మోసాల కారణంగా ప్రజలు నష్టపోతున్నారని తెలిపారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయంటూ నమ్మించి సైబర్ నేరగాళ్లు అమాయకులను మోసం చేస్తున్నారని హెచ్చరించారు.గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఆ్రఖ ఫైళ్లు, అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని సూచించారు. బ్యాంకింగ్, సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్‌లు వినియోగించాలని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దన్నారు.



చిన్న నిర్లక్ష్యమే పెద్ద ఆర్థిక నష్టానికి దారితీస్తుందని పేర్కొన్నారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, అలాగే సమీప పోలీసు స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో గతంలో సైబర్ నేరాలకు గురైన పలువురు బాధితులు తమ అనుభవాలను పంచుకున్నారు. మొబైల్ ఫోన్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులు పంపే లింకులు తెరవొద్దని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ వెల్లడించవద్దని పోలీసులు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు దండుగుల ఎల్లవ్వ, భూపేందర్, గిత్తే తిరుపతి, ఖయాజ్, పాల్గొన్నారు.రాంరావు తదితరులు పాల్గొన్నారు

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సైబర్ జాగ్రత్త దివస్-సురక్ష కా తిరంగా కార్యక్రమం

సిద్దిపేట 05: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం 'సైబర్ జాగృత్త దివస్ పురస్కరించుకుని సురక్ష కా తిరంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా విద్యార్థులతో డిగ్రీ కళాశాల నుండి ముస్తాబాద్ చౌరస్తా వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముస్తాబాద్ చౌరస్తా వద్ద విద్యార్థులందరితో కలిసి 'సైబర్ వారియర్ ప్రతిజ్ఞ చేయించడమే కాకుండా భారీ మానవహారం ఏర్పాటు చేశారు.అనంతరం డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సైబర్ క్రైమ్ ఏసీపీ రాజు మాట్లాడుతూ. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేసే విధానాన్ని వివరించారు.ప్రస్తుతం జరుగుతున్న ఓటీపీ ఫ్రాడ్స్, మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్ వంటి వివిధ రకాల సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇదే సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ముందుగా సురక్ష కా తిరంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సైబర్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సీపీ రష్మీ పెరుమాళ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.అనంతరం సీపీ మాట్లాడుతూ. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. సైబర్ నేరాలను మనం అప్రమత్తంగా ఉ



ండటం ద్వారా అరికట్టవచ్చు. స్ట్రాంగ్ పాస్‌వర్డ్‌లు పెట్టుకోవడం, ఆన్‌లైన్ పరిచయస్తుల డిజిటల్ అరెస్ట్ బెదిరింపులకు భయపడకపోవడం, ఏఐ డీప్ ఫేక్ నేరాల పట్ల జగరూకతతో ఉండాలి.విద్యార్థులు మనోధైర్యంతో ఉండాలి. మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యల వంటి తీవ్ర నిర్ణయాలు తీసుకోకూడదు. జీవితంలో పరీక్షలు వస్తూనే ఉంటాయి, ఎన్ని పరీక్షల్లో ఫెయిల్ అయినప్పటికీ నిరాశ చెందకుండా పట్టుదలతో ప్రయత్నించి గమ్యాన్ని సాధించాలీ. ఇటీవల వచ్చిన అకాడమిక్ ఫలితాల్లో ఫెయిల్ అయ్యామని కుంగిపోవద్దు, జీవితంలో సాధించడానికి ఇంకా చాలా అవకాశాలు ఉంటాయి అని తెలిపారు. ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, మాదకద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉండాలి. ఎవరైనా డ్రగ్స్ బారిన పడితే పోలీసులకు సమాచారం అందించి సహాయం పొందాలని పిలుపునిచ్చారు.సమాజంలో ప్రతి ఒక్కరూ 'సైబర్ వారియర్' గా మారి తమ చుట్టూ ఉన్నవారికి అవగాహన కల్పించాలని సీపీ రష్మీ పెరుమాళ్ పిలుపునిచ్చారు.

పాత క్యాడర్‌ను విస్మరిస్తే కాంగ్రెస్‌కు నష్టమే

పార్టీ కోసం శ్రమించిన వారికి గుర్తింపు కరువు
సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు తుంరం గోపాల్

జననినాదం, తిర్యాణి 05: కాంగ్రెస్ పార్టీని కష్టకాలంలో నిలబెట్టిన పాత క్యాడర్‌ను విస్మరించి, ఇటీవల పార్టీలో చేరిన వారికే కీలక పదవులు కట్టబెట్టడం వల్ల క్షేత్రస్థాయిలో తీవ్ర అసంతృప్తి నెలకొందని తిర్యాణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు తుంరం గోపాల్ విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ జెండాను మోసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు లేకపోవడం బాధాకరమన్నారు. పార్టీ కోసం శ్రమించిన వారిని పక్కనబెట్టి అవకాశవాద రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఈ విధానం కొనసాగితే గ్రామస్థాయిలో పార్టీ బలహీనపడే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. పార్టీ బలోపేతానికి పునాది వేసిన పాత క్యాడర్‌కు



తగిన గౌరవం, బాధ్యతలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా నాయకత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకుని పాత, కొత్త నాయకులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని, లేనిపక్షంలో పార్టీకి కలిగే నష్టానికి నాయకత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి ఆగస్టు 05: పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్, సిర్పూర్ (యూ)లో పీజీటీ ఎకనామిక్స్ పోస్టును తాత్కాలికంగా గంటల ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటస్వామి తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఆగస్టు 8లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.
సంబంధిత సబ్జెక్టులో పీజీతో పాటు బీ.ఎడ్ అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. స్థానిక అభ్యర్థులతో పాటు ఇంగ్లీష్ మీడియంలో బోధించగల వారికి ప్రాధాన్యం ఉంటుందని, డెమో తరగతి, బోధనా అనుభవం ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన వారికి నెలకు గరిష్టంగా రూ.18,200 వేతనం చెల్లించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460